క్లుప్తంగా

అమ్మవారికి ఆషాఢ సారె



పామర్రు: గ్రామంలో శ్రీబుచ్చమ్మ ఆశ్రమంలోని పర్వత వర్ధనీ దేవి సహిత రామలింగేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవారికి స్థానిక మహిళలు ఆషాఢ మాస సారెను ఆదివారం సమర్పించారు. సీహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో అందరూ కలిసి అమ్మవారికి నూతన వస్త్రాలను, స్వీట్లు, తదితరాలను తమ ఇళ్ల వద్ద నుంచి తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

కైకలూరులో..

కైకలూరు: వాసవీ కన్యకా పరమేశ్వరీ మాతకు ఆదివారం ఆర్యవైశ్య మహిళలు ఆషాఢ సారెను సమర్పించారు. వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు చొప్పర్ల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొప్పర్తి గోపాలకృష్ణమూర్తి, కోశాధికారి ఎస్‌వీఎస్‌ఎస్ బస వరాజు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి పూజలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆయలంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు స్వామివారి పుట్టలో పాలు పోయడం, పాలపొంగళ్లశాల వద్ద నైవేద్యాలు తయారు చేసేందుకు సైతం పోటీపడ్డారు. పలువురు మహిళా భక్తులు నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించారు. స్వామిని దర్శించుకునేందుకు అధిక సమయం క్యూలలో వేచియుండాల్సి వచ్చింది. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

కొండలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదివారం దర్శించుకున్నారు. ఆయన్ను ఈఓ సురేష్ సన్మానించి అమ్మవారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. అలాగే అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావును సన్మానించారు.

వరి పొలాల పరిశీలన

మండవల్లి: కానుకొల్లు రైతు సేవా కేంద్రంలోని వరి పొలాలలను మండల వ్యవసాయాధికారి షేక్ జరీనా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పొలాల్లో నీరు నిల్వ ఉంటే ఇంజిన్లు పెట్టి బయటకు తోడివేయాలన్నారు. అనంతరం పై పాటుగా 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌ను బూస్టర్ డోస్‌గా వేసుకోవాలన్నారు. పైరులో తెగుళ్లు ఉంటే ఒక గ్రాము కార్బండిజం, లేదా మాంకోజెమ్ మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

ఉత్తమ విద్యార్థినికి సత్కారం



గుడివాడ టౌన్: ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఆఓపా) సేవలు అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సీహెచ్. రామ సత్యనారాయణ అన్నారు. స్థానిక ఆఓపా కార్యాలయంలో ఎయిమ్స్ పీజీ ఎంట్రన్స్ పరీక్షల్లో ఆల్ ఇండియా 130వ ర్యాంకు సాధించిన ఘంటసాల అమ్రితను ఆదివారం సత్కరించారు. కార్యక్రమంలో ఆఓపా ప్రముఖులు ఏబీజీ తిలక్, కస్పెట్టి శ్రీనివాస్, ఎండూరి శ్రీనివాస్, విస్సంశెట్టి కిరణ్, కె. ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

వెండి బిందె సమర్పణ



కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మను సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. దెందులూరు మండలం కేదారం గ్రామానికి చెందిన కాళ్ల అప్పారావు పెద్దింట్లమ్మకు 500 గ్రాముల వెండి కూజా బిందె, అదే విధంగా సమీపంలోని గోకర్ణేశ్వరస్వామికి మరో 500 గ్రాములు వెండి కూజా బిందెను సమర్పించారు. వీటి విలువ రూ.96,000 ఉంటుందని అంచనా వేశారు. దాత కుటుంబాన్ని ఈఓ గోపాలరావు ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం అనంతరం అర్చకులు పరమేశ్వరరావు, శ్రీహరి సత్కరించారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

కైకలూరు: గోనెపాడు గ్రామంలో నంగెడ్డ వెంకటేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ దంపతులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన కుమారుడు శివాజీకి ధైర్యం చెప్పారు. మృతుడు వెంకటేశ్వరావు తనతో సోదరుడిగా ఉండేవారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.



గుడివాడలోని పామర్రు రోడ్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో పూజలు



మండవల్లి మండలం భైరవపట్నంలో సాయిబాబాను దర్శించుకున్న భక్తులు



గుడ్లవల్లేరు మండలం అంగలూరులో జరిగిన సామూహిక సాయి వ్రతంలో భక్తులు



గుడివాడలోని గౌరీశంకరపురంలో బాబా దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



పమిడిముక్కల మండలం కూడేరులో స్వామిని దర్శించుకున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

గుడివాడ టౌన్: పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని షిరిడీ సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక గౌరీశంకరపురంలోని శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో, స్థానిక పామర్రు రోడ్‌లోని శ్రీ హనుమత్ సమేత దత్త సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. 11 మార్లు సామూహిక సాయి చాలీసా ఆలపించారు. అనంతరం పెద్ద సంఖ్యలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షురాలు వల్లూరుపల్లి లక్ష్మీ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కొయిలావు కృష్ణ, సహాయ కార్యదర్శి నగళ్ల సరస్వతి, కోశాధికారి దండమూడి జయలక్ష్మి, సభ్యులు పి.ఝాన్సీలక్ష్మీబాయి, కె. సీతాదేవి, ఎం.దీవెన పాల్గొన్నారు.

■ స్థానిక పెద ఎరికపాడులోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో స్వామికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో స్వామికి ప్రత్యేక హారతులు ఇచ్చి అభిషేకాలు గావించారు. అనంతరం అన్నసమారాధన జరిగింది.

■ స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం ఉపాలయమైన షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు కొత్తా వీరయ్య, టి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కైకలూరు సాయిబాబా మందిరంలో మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్ పూజలు



పామర్రు సాయినగర్‌లోని బాబా ఆలయంలో సత్యవ్రతం చేస్తున్న భక్తులు

పామర్రులో.

పామర్రు: స్థానిక సాయినగర్‌లోని సాయి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా పలు కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం చేశారు. స్థానిక విజయవాడ రోడ్డులోని బుచ్చమ్మ ఆశ్రమంలోని సాయిబాబా మందిరంలో నిర్వాహకురాలు రాధమ్మ ఆధ్వర్యంలో అభిషేకాలను చేశారు. పూజలను కొమ్మురూరి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని మండవల్లి, భైరవపట్నం తదితర గ్రామాల్లో గురుపూర్ణిమ వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద ఉన్న బాబా ఆలయంలో మహిళలు సాయి సత్యవ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన జరిగింది. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, బండారు వెంకయ్య, యిన్నా వెంకటేశ్వరరావు, పెరుమాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు. భైరవపట్నం బాబా మందిరంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చాపరాల దుర్గాప్రసాద్ దంపతుల ఆర్థిక సాయంతో అన్నసమారాధన జరిగింది. చాపరాల బలరామ్, నాగేశ్వరరావు, చదలవాడ శ్రీమన్నారాయణ ల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: అంగలూరు జ్ఞానసాయి మందిరంతో పాటు కొతవరం షిరిడీ సాయి మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. సాయికి వేద పండితులు విశేషాభిషేకాలతో పాటు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడ్లవల్లేరు, సుబ్బిచెరువులో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, మందిర నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా, మందిర కమిటీ సభ్యులు, కొడాలి రామ్మోహనరావు పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో..

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి ప్రత్యేక పూజలను ఆదివారం నిర్వహించారు. అనంతరం చండీ హోమాన్ని వేద మంత్రచ్చరణ నడుమ చేపట్టారు. కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరరావు, ఆలయ ఈఓ సురేష్ పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో..

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ, యలమర్రు, దోసపాడు, మోపర్రు, దోసపాడు తదితర గ్రామాల్లో ఉన్న శ్రీ సాయిబాబా మందిరాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. వెంట్రప్రగడ యలమర్రు, పెదపారుపూడి బాబా మందిరాల్లో, దోసపాడు, మోపర్రు గ్రామాల్లో సాయిబాబాకు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెదపూడిలో..

పెదపూడి(మొవ్వ): ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని నర్సన్నపాలెం, కోసూరు, పెదపూడి, మొవ్వ, మంత్రిపాలెం షిరిడీ సాయి బాబా మందిరాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పెదముత్తేవి గ్రామంలోని శ్రీ కృష్ణాశ్రమంలో ముముక్షుజన మహాపీఠాధిపతులు ముత్తేవి గౌరకృష్ణా గురూజీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని వీరంకిలాకు సంతాన సాయిబాబా ఆలయం, కూడేరు షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

కైకలూరులో మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు పూజలు

కైకలూరు: వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) దంపతులు కైకలూరు సాయిబాబా మందిరంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకలో ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆటపాకలో షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అఖండ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని వడ్డన చేశారు. కైకలూరు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆషాఢ సారె కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యురాలు తమ్మిశెట్టి లక్ష్మి, కొనిజేటి శ్రీనివాసరావు, అబ్బు, రాంబాబు, రమేష్, ప్రసాద్, తమ్మిశెట్టి కొండా, శ్రీరామమూర్తి, పత్తి శ్రీను, బాబు, కశెట్టి పాము, నాగరాజు, రాజా పాల్గొన్నారు.



కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమం



పెదపూడి బాబా మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు



మండవల్లి బాబా మందిరంలో సత్యసాయి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

ఆర్యవైశ్య కార్యవర్గ ప్రమాణ స్వీకారం

గుడివాడ టౌన్: ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. స్థానిక సత్యనారాయణపురంలోని రంగా గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నూతన కార్యవర్గంచే ప్రముఖులు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా బెజవాడ బాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోపూరి రవి కిరణ్, కోశాధికారిగా విస్సంశెట్టి పవన్ ఆదిత్య, ఉపాధ్యక్షులుగా పైడి గోపాలకృష్ణమూర్తి, జవ్వాజి పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు సీహెచ్. సత్యనారాయణ,ఎస్.వెంకటేశ్వర్లు, జి.సునీల్, సుబ్బారావు, చెన్నకేశవరావు,గంగరాజు,రంగనాథ్ పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ముంపునకు గురైన పొలాల పరిశీలన

ఎలకుర్రు(పామర్రు): పామర్రు మండలం ఎలకుర్రు గ్రామంలోని ఎలకుర్రు డ్రెయిన్ ముంపునకు గురైన పొలాలను ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఆదివారం పరిశీలించారు. స్థానిక రైతులు మాట్లాడుతూ డ్రెయిన్‌లో తూడు కాడ, గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోవడం కారణంగా డ్రెయిన్‌లోనీరు దిగువనకు ప్రవహించడం లేదన్నారు. దీంతో స్థానికంగా ఉన్న పొలాలు చిన్న పాటి వర్షాలకే ముంపునకు గురవుతున్నాయని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. అనంతరం పొక్లెయినర్ సాయంతో డ్రెయిన్‌లో ఉన్న తూడు కాడ, గుర్రుపు డెక్కను తొలగించే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ విధంగా డ్రెయిన్ సమస్య వలన స్థానిక పొలాలు ముంపునకు గురైతున్నాయని, దీని వలన రైతులకు తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. ఈ విషయమై ఆయా శాఖల అధికారులతో చర్చించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి పల్లి గణేష్, పార్టీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, నాయకులు నాగార్జున, ఎర్రబాబు పాల్గొన్నారు.



ఎలకుర్రు డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

కొల్లేరు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

కైకలూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా కొల్లేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు ఆర్డీఓ ఎస్ఎస్‌కే ఖాజావలి పేర్కొన్నారు. ముంపు బారినపడే అవకాశం ఉన్న కొల్లేరులంక గ్రామాలైన కొట్టాడ, పెంచికలమర్రు, వడ్లకూటితిప్ప గ్రామాల్లో కొల్లేరు సంబంధిత డ్రెయిన్లలో నీటి పారుదలను ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తమ్మిలేరు వరదనీరు విడుదల కావడంవల్ల ఆ కాల్వగుండా వెళ్లే గ్రామాలను క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కైకలూరు తహసీల్దారు పోతురాజు, ఆర్ఐ ప్రసాద్, సెక్రటరీ శ్రీమన్నారాయణ, వీఆర్వో రాజారత్నం, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గురు భక్తికి నిదర్శనం గురుపౌర్ణమి

కైకలూరు: మానవ జీవితంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో పూజలకు ఎమ్మెల్యే కామినేని హాజరయ్యారు. లోకుమూడి దత్తాశ్రమం వద్ద న్యాయవాది గురజాడ ఉదయశంకర్ ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా కైకలూరు షిరిడీ సాయిబాబా ధ్యానమందిర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనిజేటి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన గురపౌర్ణమి వేడుకలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు హాజరయ్యారు. అఖండ అన్నసమారాధన జరిగింది. కైకలూరు ఎన్‌జీవోస్ కాలనీలో ఓమౌజయా ఓంనమోస్తుతే క్షేత్రం వద్ద గురుపౌర్ణమి వేడుకలో పాల్గొన్నారు. అనంతరం ఓమౌజయ సభ్యులు ర్యాలీగా వెళ్లి సీఎన్నార్ గార్డెన్‌లో గురుపౌర్ణమిని నిర్వహించారు. ఆటపాక సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే కామినేని పూజలు చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు పంపిణీ

జమీదగ్గుమిల్లి(పామర్రు): మండలంలోని జమీదగ్గుమిల్లి గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు గుడివాడ సాయి బాలాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా ఆదివారం రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో పామర్రు నియోజక వర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, మృతుడి కుటుంబ సభ్యులు గుడివాడ వెంకటేశ్వరరావు, గుడివాడ లక్ష్మి, నాగ వాణి పాల్గొన్నారు.

గురుసత్కారం సమాజ బాధ్యత

ముదినేపల్లి రూరల్: సమాజానికి దశ, దిశ నిర్దేశనం చేసే గురువులను గౌరవించి, సత్కరించే బాధ్యత సమాజంపై ఉందని స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని శ్రీహరిపురం షిరిడీ సాయిబాబా ఆలయంలో ముదినేపల్లి జెడ్పీ హైస్కూల్ విశ్రాంత ఉపాధ్యాయుడు బొర్రా సాయిరాజు, కనకదుర్గ దంపతులను పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో సమున్నతమైన స్థానం ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సాయిరాజు దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఎన్డీయే కూటమి నాయకులు పలువురు, సాయిరాజు శిష్యబృందం పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉపాధ్యాయ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కామినేని

గురువులకు సత్కారం



గుడివాడలో గురువులను సత్కరించిన మను సేవా సంఘం సభ్యులు



పామర్రులో యోగా గురువులను సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు

గుడివాడ టౌన్: గురుపౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం మను సేవా సంఘం ఆధ్వర్యంలో గురువులను సత్కరించారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో యోగా గురువు కేడీఎస్‌వీ శ్రీనివాసరావు, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు కె. సోమ సుందరరావు, భగవద్గీత పారాయణ కర్త కొలుసు రవి, జి.రంగారావు, వడ్రే లీలావతి తదితరులను సత్కరించారు. అనంతరం 15 మంది శానిటరీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీహెచ్ లీలా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అర్జా ప్రసాదు, చంద్రశేఖర్, కె. రామకృష్ణ, కె. రామారావు, కాపు సేవా సమితి పట్టణ అధ్యక్షుడు నరహరశెట్టి ప్రసాదు, వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణ, పాల్గొన్నారు.

యోగా గురువులకు సన్మానం

పామర్రు: గురు పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక మార్కెట్‌యార్డులో యోగా గురువులు చొక్కాపు తాతారావు, కాగిత శ్రీనివాసరావును ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ యోగా వలన మానసిక రుగ్మతులు దూరమవుతాయన్నారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో యోగా గురువులను సత్కరించారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కొన్నేళ్లగా ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రతిఒక్కరికీ యోగాసనాలను నేర్పుతున్న గురువులను సత్కరించుకోవడం అభినందనీయమన్నారు.





● శాకంబరీ దేవిగా కొండలమ్మ దర్శనం



వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారు ఆదివారం శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంతో సహా ఆదివారం వివిధ రకాల కూరగాయలు, పుష్పాలతో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకునేందుకు క్యూలలో భక్తులు అధికసంఖ్యలో బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్ తగు ఏర్పాట్లు చేశారు.

– గుడ్లవల్లేరు

తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు

పమిడిముక్కల: వినియోగదారులకు తక్కువ ధరకే బియ్యం, కందిపప్పును ప్రత్యేక కౌంటర్లు ద్వారా విక్రయిస్తున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. వీరంకిలాకు శ్రీ దుర్గా భవానీ జనరల్ స్టోర్స్ నుంచి కందిపప్పు రూ.160, స్టీమ్ బియ్యం కేజీ రూ.49, రా రైస్ కేజీ రూ.49 చొప్పున విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు.